TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN TELANGANA సంపుటి : 1 సంచిక: 08 1-6-2025 ఆదివారం పేజీలు : 4 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## మిస్ వరల్డ్‌గా థాయిలాండ్ అందాల భామ !



హైదరాబాద్,పల్నాటి ప్రభ : హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఘనంగా నిర్వహించిన 72వ మిస్ వరల్డ్ ఫైనల్స్‌లో ఆసియా ఖండానికి చెందిన థాయిలాండ్‌కు చెందిన అందాల భామ ఓపల్ సుచాత విశ్వ సుందరి కిరీటాన్ని సాధించింది. గ్లోబల్‌గా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ పోటీలో 108 దేశాలకు చెందిన అందగత్తెలు పాల్గొనగా, ఓపల్ తన అందం, మేధ, ప్రతిభతో అన్ని దశల్లోను మెప్పించి మిస్ వరల్డ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ గెలుపుతో ఓపల్ తన దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చింది.




## గోశాలల ఏర్పాటుకు కమిటీ..

## ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం రేవంత్



హైదరాబాద్,సందేశం టైమ్స్ : రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో ఈరోజు (శనివారం) సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు.

## యూకేలో తెలంగాణ ప్రతిభకు గౌరవం..

## వార్విక్‌లో సెంటర్ ప్రారంభించిన కేటీఆర్

- యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యం
- విశ్వవిద్యాలయాలు-పరిశ్రమల మధ్య అనుసంధానం అవసరం
- హైదరాబాద్‌ను ఆటోమోటివ్ హబ్‌గా అభివృద్ధి
- ఫార్ములా-ఈ రేసింగ్ నిర్వహించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ
- పూణే, చెన్నైతో పోటీగా ఆటోమోటివ్ రంగంలో హైదరాబాద్ ప్రగతి



సందేశం టైమ్స్: ఇంగ్లాండ్‌లోని వార్విక్ విశ్వవిద్యాలయంలో ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ నాలెడ్జ్ సెంటర్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా, తెలంగాణ అభివృద్ధికి తన అంకితభావాన్ని కేటీఆర్ పునరుద్ఘాటించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందించడం, పరిశోధన అభివృద్ధి రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నాలెడ్జ్ సెంటర్‌ను స్థాపించినట్లు ఆయన తెలిపారు. "ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్" అనే నినాదంతో, రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి పెట్టుబడులను ఆకర్షించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ తెలంగాణ అభివృద్ధి పట్ల తన నిబద్ధతను వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా లేకపోయినా తన ప్రధాన లక్ష్యం రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమేనని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.మెక్‌లారెన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్, ఆస్టన్ మార్టిన్ వంటి అంతర్జాతీయ ఆటోమోటివ్ దిగ్గజాలకు కంపెనీ పరిశోధన-అభివృద్ధి సేవలను అందిస్తుందని, వార్విక్ మిగతా 2లో...

## బాపు మీద ఈగ వాలితే సహించేది లేదు..

## ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ సందేశం టైమ్స్: జాగృతి పుట్టింది ఇద్దరు వ్యక్తుల స్ఫూర్తితోనని అన్నారు ఎమ్మెల్సీ కవిత. అందులో ఒకరు కేసీఆర్ అని.. రెండో వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపారు. ఆనాడు మేధావులు తెలంగాణ జాగృతి అని తన సంస్థకు పేరు పెడతామంటే వద్దన్నారని.. ముందు తెలంగాణ అని పేరు ఉంటే తొక్కేస్తారని అన్నారని గుర్తు చేశారు. కానీ, ఆంధ్రా పాలకులను ఎదుర్కొని ధైర్యంగా తెలంగాణ జాగృతిని స్థాపించిన వరుస కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లామని అన్నారు. మిగతా 2లో...

## పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేయాలి :

## ఈటెల రాజేందర్



నాగోల్, సందేశం టైమ్స్ : పెండింగ్ లో ఉన్న అండర్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి బీజేపీ కార్పొరేటర్లతో కలిసి ఎంపీ జలమండలి కార్యాలయం వద్ద శనివారం నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌తో పాటు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ-సురేంద్రనాథ్ యాదవ్ కూడా పాల్గొన్నారు. మిగతా 2లో...

## ఎస్సీ, ఎస్టీల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

## డిప్యూటీ సిఎం భట్టి



సందేశం టైమ్స్: పాల్వంచ సందేశం టైమ్స్: వెనుకబడిన వర్గాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూ గరిష్ట పరిమితి చట్టం చేసిందని, భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో 6.70 లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేస్తే ఆ భూములను దున్నుకోకుండా అడ్డుకోవడమే కాకుండా మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి బీఆర్ఎస్ దాష్టికాలకు పాల్పడిందని విమర్శించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జరుగుతున్న తెలంగాణ కాంగ్రెస్ ఆదివాసి కార్యకర్తల సమ్మేళనంలో భ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు హాజరైన ఈ కార్యక్రమంలో భట్టి మాట్లాడుతూ.. . గిరిజనుల కోసం ఇటీవలే ఇందిరాగాంధీ సౌర గిరిజల వథకాన్ని ప్రారంభించామని గుర్తు చేశారు. ఈ పథకానికి రూ. 12,500 కోట్లు కేటాయించామన్నారు.

ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్

2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఈ సబ్ ప్లాన్ కు రూ. 17,169 కోట్లు కేటాయిస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు గాలికి వదిలేసిందని డిప్యూటీ సిఎం మండిపడ్డారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఇవ్వలేదని ఉన్న నిధులు కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు.

ఆ వర్గాల సంక్షేమం కోసం ..

ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఈ వర్గాలకు రాజకీయ అధికారం కల్పించాలని కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని భట్టి అన్నారు.

## మీవన్నీ చిల్లర రాజకీయాలు ..

## పిసిపి చీఫ్ కు హరీశ్ రావు కౌంటర్



హైదరాబాద్, సందేశం టైమ్స్: టిపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కాళేశ్వరంపై విచారణకు రమ్మని నోటీసులు రాగానే శామీర్ పేటలోని మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

# గోశాలల ఏర్పాటుకు కమిటీ..
# ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం రేవంత్

మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు.

# బాపు మీద ఈగ వాలితే సహించేది లేదు..
# ఎమ్మెల్సీ కవిత

బంజారాహిల్స్‌లో తన ఇంటి సమీపంలోనే జాగృతి కొత్త కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నేడు ఆమె ప్రారంభించారు. అనంతరం కవిత జై తెలంగాణ, జై జాగృతి అంటూ మీడియాతో ఆమె మాట్లాడుతూ, . తెలంగాణ గొంతుకలా.. తలలో నాలుకలా జాగృతి నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఆడబిడ్డలా బోనం, బతుకమ్మను ఎత్తానని తెలిపారు. సాంస్కృతిక రంగంలో జాగృతి ఎంతో కృషి చేసిందని అన్నారు. జాగృతి డిమాండ్లను కేసీఆర్ ఎప్పుడూ గౌరవించారని పేర్కొన్నారు. ఎప్పుడు ఏం అడిగినా వెంటనే జీవో ఇచ్చేవారని తెలిపారు.

ఉద్యమ కారులపై గన్ పట్టిన వ్యక్తి సిఎంగానా..

ఉద్యమకారులపై గన్ తీసుకెళ్లిన వాళ్లు రాష్ట్రానికి సీఎం అయ్యారని ఫైర్ అయ్యారు కవిత . యువ వికాసం పథకానికి రాజీవ్ పేరు ఎందుకు పెట్టారో చెప్పాలని ప్రశ్నించారు. అసలు తెలంగాణకు రాజీవ్ గాంధీకి సంబంధం ఏంటని కవిత ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో ఏనాడు పాల్గొనని రేవంత్ రెడ్డి ఇప్పటికైనా జై తెలంగాణ అని నినదించాలని అన్నారు. తెలంగాణ జాగృతి సంస్థను 18 ఏళ్ల క్రితం స్థాపించామని, ప్రతి ఉద్యమంలో జాగృతి భాగస్వామిగా ఉ ందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాళేశ్వరం విషయంలో కెసిఆర్ కు నోటీస్ ఇవ్వడం అంటే యావత్ తెలంగాణ సమాజానికి ఇవ్వడమే నన్నారు.. దీనికి నిరసనగా ఈ నెల 4వ తేదిన ధర్నా చేస్తున్నామన్నారు.. కెసిఆర్ మీద ఈగ వాలినా సహించబోనని అన్నారు..

# మీవన్నీ చిల్లర రాజకీయాలు ..
# పిసిపి చీఫ్ కు హరీశ్ రావు కౌంటర్

ఓ ఫాంహౌస్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రహస్యంగా సమావేశమయ్యారని, ఈ మంతనాలెందుకు అని మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై శనివారం హరీశ్ రావు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. విలువలకు తిలోదకాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారని పీసీసీ చీఫ్ పై ధ్వజమెత్తారు. తమ పార్టీని వీడిన నాయకులను ఎన్నడూ వ్యక్తిగతంగా కలిసింది లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. తానెప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప తమ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడనని అన్నారు. ఇకనైనా ఇలాంటి ఆరోపణలు మానుకుని స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలని చురకలంటించారు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై దృష్టిపెట్టాలని టిపిసిసి ఛీఫ్ కు సూచించారు.

# పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేయాలి :
# ఈటెల రాజేందర్

ఈటల రాజేందర్ మాట్లాడుతూ%ౌ% భూగర్భ డ్రైనేజీ పనులను, వర్షాకాలం రాకముందే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు తాగునీటి సరఫరా అందించాలని మండిపడ్డారు. నగరమంతా మురికికూపంగా మారిందని, శివారు ప్రాంతాల్లో మంచినీటి సమస్యలు అధికమైపోతున్నాయని, సమస్య పరిష్కరించకపోతే రెండు నెలల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో సమావేశంలో హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎక్కడికైనా వెళ్ళడానికి సిద్ధమని, ఏడాది కాలంగా కార్పొరేటర్లు ఇచ్చిన వినతులు పట్టించుకోలేదని, కొత్త విస్తరణ పనులు, డ్రైనేజీ సదుపాయాలు సక్రమంగా చేయకుండా, పైపులు కూడా ప్రజలే తెచ్చుకోవాలని చెబుతున్నారని మండిపడ్డారు.ఒక వైపు విశ్వనగరం అని గొప్పగా చెబుతున్నప్పటికీ, పెద్ద ఎత్తున పన్నులు వసూలు చేస్తున్నా సదుపాయాలు మాత్రం కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథలో రూ.50వేల కోట్లు ఖర్చు చేసినా, ఇంకా నాలుగైదు రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు వస్తున్నాయని, కొత్త కాలనీలు, అపార్ట్ మెంట్లకు కనెక్షన్ ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం రాకముందే మురుగు కాలువలు, పైపుల్లోని పూడికలు తొలగించి, లోతట్టు ప్రాంతాలు మునిగిపోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండీకి సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి బీజేపీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం
# డిప్యూటీ సిఎం భట్టి

వెనుకబడిన వర్గాల వారు తలెత్తుకుని ఆత్మగౌరవంతో బతకాలనేది కాంగ్రెస్ లక్ష్యం అని ఈ వర్గాలను దృష్టిలో పెట్టుకునే దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్సీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ నిర్ణయించిందన్నారు. వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షమ పథకాలను రూపొందిస్తోందన్నారు.

ప్రజల్లోకి తీసుకెళ్లండి..

కాంగ్రెస్ చేపట్టిన పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు భట్టి విక్రమార్క. దళితులు, గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో హస్తగతం చేసుకున్నారన్నారు. చెప్పినట్లుగా తాము అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేసి భూభారతి తీసుకువచ్చామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ పై గత పదేళ్లు బీఆర్ఎస్ ఆలోచన చేయలేదన్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను పక్కా భవనాలతో నిర్మించే కార్యక్రమం చేపట్టామని వివరించారు.

మొదటిపేజీ తరువాయి

# యూకేలో
# తెలంగాణ ప్రతిభకు గౌరవం..

విశ్వవిద్యాలయంలో ఈ కేంద్రం ఏర్పాటు తెలంగాణ ప్రతిభను ప్రదర్శిస్తోందని కేటీఆర్ అన్నారు.పూణే, చెన్నై వంటి నగరాలతో సమానంగా హైదరాబాద్‌ను ఆటోమోటివ్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలు కీలక పాత్ర పోషించాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని ఆయన గుర్తు చేశారు.తెలంగాణలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఉన్నందున, రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరించాలని కేటీఆర్ పిడిఎస్ఎల్‌ను కోరారు. యుకేలోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల మధ్య సమన్వయం అభినందనీయమని, తెలంగాణలోనూ ఇన్నొవేషన్‌ను ప్రోత్సహించడానికి ఇలాంటి మోడల్స్ అవసరమని ఆయన అన్నారు.గూగుల్, అమెజాన్, మెటా వంటి ప్రపంచ కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేయడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ఎల్ డైరెక్టర్ కృష్ణప్పల మాట్లాడుతూ.. కేటీఆర్ నాయకత్వాన్ని ప్రశంసించారు%ౌ% ఆయన విధానాల వల్లే ఐటి, ఆవిష్కరణ రంగాలలో తెలంగాణ అంతర్జాతీయ గుర్తింపు పొందిందని అన్నారు. తెలంగాణను పరిశ్రమలకు గమ్యస్థానంగా మార్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నాలెడ్జ్ సెంటర్‌ను పరిశీలించిన కేటీఆర్ ఉద్యోగులతో మాట్లాడారు. తయారీ రంగంలోనే కాకుండా ఆటోమోటివ్ రంగంలో కూడా తెలంగాణ పరిశోధనాభివృద్ధిలో ముందంజలో ఉండాలని, యువతకు నైపుణ్యాలను నేర్పించడం అవసరమని అన్నారు.

# తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి లో
# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 31మే: సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ తెలిపినారు. పొగాకు దానికి సంబంధించిన ఉత్పత్తులను వాడడం ఆరోగ్యానికి హానికరమని ప్రధానంగా యువత ఈ ఉత్పత్తులను ఉపయోగించడం పై జాగ్రత్తగా ఉ ండాలని పొగాకు ఉత్పత్తులను వాడటం వల్ల అది ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధికి దారితీస్తుందని కావున పొగాకు వాడకానికి యువత దూరంగా ఉండాలని తెలిపినారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పొగాకు వాడకంపై ప్రజలలో అవగాహన కల్పించుటకు సంగారెడ్డి పట్టణములో ర్యాలీని నిర్వహించడం జరిగింది.

అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇందిరా ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పొగాకు వినియోగంపై జిల్లాస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన కార్యక్రమములో పాల్గొనడం జరిగిందని తెలిపినారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు ఏ రూపంలో వాడినా చట్టరీత్యా నేరమని, వాటితో పాటు పొగాకు వాడటం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు క్యాన్సర్ పారిన పడే అవకాశం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, పొగాకు నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ మహేందర్ రెడ్డి, డి టి టి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శశాంక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శశికర్ వంటి వారు మాట్లాడుతూ పొగాకు వాడకంపై ప్రజలలో అవగాహన ఇంకా కల్పించవలసిన అవసరం ఉందని, పొగాకు వాడకానికి మరియు మత్తు మందుల వినియోగానికి యువత దూరంగా ఉండాలని తెలిపినారు. పొగాకు, మధ్యపానము, డ్రగ్స్ వినియోగము వంటివి యువత జీవితాన్ని నాశనం చేస్తాయని, భవిష్యత్తు తరాలు యువతరంపైననే ఆధారపడి ఉంటుందని, కావున యువత పొగాకు వాటికి సంబంధించిన ఉత్పత్తులను వాడకుండా వాటికి దూరంగా ఉ ండాలని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించే బాధ్యత యువతదేనని తమ ప్రసంగాలలో తెలిపినారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సదయ్యకుమార్, సంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, అదేవిధంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి ,డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ శశాంక్, డాక్టర్ శశికర్, డేనియల్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగము సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలైన స్కోప్ ,విహాన్, ఎస్ఎస్కే సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు
# నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న
## శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 31మే సంగారెడ్డి జిల్లా :నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు విజయ్ కుమార్ శేట్కర్ గారి కాంప్లెక్స్ నుండి ఇప్పుడు ఆంధ్రా బ్యాంక్ గాల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం పక్కన మార్చిన సందర్భంగా తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు కొరకు ఏర్పాటు చేసిన నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డి సి సి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో వారితోపాటు బసి రెడ్డి,రాహుల్ రెడ్డి,సంగన్న న్యాయవాది,శ్రీకాంత్ రెడ్డి, బి.రాజు బ్యాంక్ మేనేజర్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డొక్కా సీతమ్మ అన్న ప్రసాద వితరణ 57 వ సారి



సత్తెనపల్లి: డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకం 31/5/2025 బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు పల్నాడు జిల్లా సతైనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జనసేన పార్టీ నాయకుడు అప్పాపురపు నరేంద్ర ఆద్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకం 57 వ సారి జరిగింది. ఈనాటి దాత వెలుగూరి శరత్ బాబు ధర్మపత్ని రాణి అన్నపూర్ణ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో 4300 , 140 మంది నిరుపేద ఓపి రోగులకు మరియు నిరుపేదల రోగుల సేవకులుకు ఉచితంగా భోజనం స్వీటు హాట్ పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిఠాపురం దత్త సాయి పీఠం కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ అన్న ప్రసాద వితరణ పేరుతో జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఈ కార్యక్రమానికి రూపకల్పన గావించి నిస్వార్ధంగా చేస్తున్న సేవకు ప్రతిఫలంగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సాగిస్తున్నందుకు నరేంద్రను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కర్ణ నర్సింగ్ సూపర్నెంటు రాధ బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్ కోనంకి మారుతి కొప్పురావురి కాశీ వెంకట సుబ్బారావు అప్పాపురపు సూర్యకుమారి పోతుగంటి నరసింహారావు కటకం కాశీ విశ్వనాథం నాళం భాస్కర్ పేరుపోగు తేజ, చిలక సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు షాకింగ్.
# పెరిగిన గోల్డ్, తగ్గిన వెండి ధరలు




సందేశం టైమ్స్: దేశంలో పెళ్లిళ్ల సీజన్ వేళ బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో నిన్న స్వల్పంగా తగ్గిన వీటి ధరలు, నేటి ఉదయం నాటికి మళ్లీ పెరిగాయి. ఈ నేపథ్యంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు ఉదయం 6.30 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.140 పెరిగి రూ.97,320కి చేరింది. 22 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 89,210కు చేరుకుంది. మరోవైపు ఢిల్లీలో 24 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.290 పెరిగిపోయి రూ.97,470కి చేరుకోగా, 22 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.89,360కు చేరుకుంది. ఇక నేటి వెండి ధరల విషయానికి వస్తే ఇవి పసిడికి వ్యతిరేకంగా మారాయి. అంటే గోల్డ్ రేట్లు పెరిగితే ఇవి మాత్రం తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.100 తగ్గి రూ.99,800 స్థాయికి చేరుకుంది. ఇదే సమయంలో హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి రేటు రూ.110,800గా ఉంది. బెంగళూరు, ముంబై, పూణే, లక్నో, సూరత్, పాట్నా, అయోధ్య వంటి ప్రాంతాల్లో కూడా కిలో వెండి ధర రూ.99,800గా ఉంది. పాండిచ్చేరి, చెన్నై, మధురై, త్రివేంద్రం ప్రాంతాల్లో మాత్రం వెండి రేట్లు రూ.110,800 స్థాయిలో ఉన్నాయి.

# పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు
# అనేకం డాక్టర్ సింగరాజు సాయికృష్ణ.



స్థానిక నరసరావుపేట రోడ్ లో సాయికృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఆవరణలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భం గా ఆటో డ్రైవర్స్ కు అవగాహనా సదస్సు మరియు ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డా : సింగరాజు సాయికృష్ణ. పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, దుష్పరిణామాలు మరియు పొగాకు నియంత్రణపై ఆటో, కారు, లారీ డ్రైవర్ సోదరులకు రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న డాక్టర్ సింగరాజు సాయికృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి పట్టణ ఎస్సై %వీ%. పవన్ కుమార్ గారు. సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ డ్రైవర్ సోదరులకు ఉచిత మెగా వైద్య శిబిర0 లో షుమారు 100 మంది కి పైగా బీపీ షుగర్ ఈసీజీ ఊపిరితిత్తుల సామర్థ్యం తెలిపే పరీక్షలు చేసి ఉచితం గా మందులు ఇవ్వడం జరిగింది. పొగాకు ఉత్పత్తులు వల్ల %జూాణ% దీర్ఘాలిక. ఊపిరితిత్తుల వ్యాధులు, లంగ్ కాన్సర్ ,గుండెసంబంధిత వ్యాధులు, నోటి కాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ముఖ్యం గా యూవత %జు%- సిగరెట్(%ఋజూఅఅస్త్ర%) హుక్కా పొగాకు నమలటం వంటి అలవాట్లు కు బానిసలు అవుతున్నారని డా సింగరాజు సాయికృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయం లో ప్రభుత్వాలు కూడా తగిన చర్యలు తీస్సుకోవాలని ఆయన సూచించారు.

అనంతరం పట్టణ ఎస్సై గారు మాట్లాడుతూ ఈ పొగాకు యువత జీవితాలను, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేస్తుందని, దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉందని, యువత పట్ల తమ తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని



తెలియజేస్తూ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆహ్వానించిన డాక్టర్ సాయికృష్ణ గారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ జోన్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయిప్రసాద్ , లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కిషోర్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. సత్తనపల్లి పట్టణ మరియు చుట్టుపక్కలా గ్రామ ఆటో డ్రైవర్స్ డా సాయికృష్ణ మరియు డా విద్య గార్లను వారి పట్ల తీసుకొన్న జాగ్రతలుకు సంతోషం వ్యక్షతం చేసి ఆటో యూనియన్ సభ్యులు సాయికృష్ణ హాస్పిటల్స్ యాజమాన్యం ను అభినందనలు తెలిపి దుస్సాలువలు తో సత్కరించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం



హైదరాబాద్,సందేశం టైమ్స్:: తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావు స్వదేశానికి తిరిగి వస్తున్నారు. జూన్ 5వ తేదీన ఈ కేసు వ్యవహారంలో విచారణకు హాజరవుతానని దర్యాప్తు బృందానికి ప్రభాకర్ రావు సమాచారం ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తిగా సహకరిస్తానంటూ సుప్రీంకోర్టుకు ప్రభాకర్ రావు అండర్ టేకింగ్ లెటర్ రాసిచ్చినట్లు సమాచారం. వన్ టైం ఎంట్రీ పాస్ పోర్ట్ అందిన వెంటనే ఇండియాకు ప్రభాకర్ రావు బయలుదేరినట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావు అమెరికా నుండి భారత్‌కు తిరిగి వస్తున్నారు. పాస్ పోర్ట్ అందిన మూడు రోజుల్లో ఇండియాకు రావాలని ఇప్పటికే ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత 14 నెలలుగా ప్రభాకర్ రావు అమెరికాలోనే తల దాచుకుంటున్న విషయం విదితమే. మరోవైపు ఈ కేసులో ప్రభాకర్ రావు కీలక నిందితుడు కావడంతో.. అతడిని విచారిస్తే ఈ కేసు ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని దర్యాప్తు బృందం భావిస్తుంది. ఆ క్రమంలో ప్రభాకర్ రావును విచారించేందుకు దర్యాప్తు బృందం సిద్ధమవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన కీలక నేతలు, స్వపక్షంలోని అసంతృప్తి నేతల ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించింది. దీనిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సెట్) విచారణకు ఆదేశించింది. ఈ విషయాన్ని ముందుగానే పసిగట్టిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయినట్లు గుర్తించింది. ఇక ఈ కేసుతో ప్రమేయమున్న వారిందరిని ఇప్పటికే సిట్ అధికారులు అరెస్ట్ చేసి సమగ్ర విచారణ చేపట్టారు. అందులో భాగంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో కీలక నిందితుడిగా ప్రభాకర్ రావును సెట్ అధికారులు గుర్తించారు. అతడిని స్వదేశానికీ తీసుకు వచ్చే ప్రయత్నాలు చేశారు. ఆ క్రమంలో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. అంతేకాదు.. ముందస్తుగా అరెస్ట్ చేయకుండా ఉండేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని తన పిటిషన్‌లో సుప్రీంకోర్టును ఆయన కోరారు. దీంతో ఆయన పిటిషన్‌ను సుప్రీంకోర్టు జడ్జిలు జస్టిస్ బీవీ నాగరత్నమ్మ, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మలు విచారించారు. విచారణకు వచ్చే వరకు ప్రభాకర్ రావుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టం చేసింది. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఆయనకు పాస్ పోర్ట్ అందచేయాలంది. ఈ పాస్ పోర్టు అందిన మూడు రోజుల లోపు భారత్‌కు తిరిగి వచ్చి.. దర్యాప్తు అధికారి ముందు విచారణకు హాజరు కావాలని ప్రభాకర్ రావుకు స్పష్టం చేసింది. ఈ విచారణకు సహకరించాలని పిటిషనర్ ప్రభాకర్ రావుకు సూచించింది. దీంతో ప్రభాకర్ రావు స్వదేశానికి బయలు దేరుతున్నారు. జూన్ 5వ తేదీన ఆయన ఈ కేసు విచారణకు హాజరవుతున్నారు.

# ఇత్తడి చెంబును..
# అక్షయపాత్రగా నమ్మించి..

## రూ.25 లక్షలకు బేరం.. రూ.5లక్షలు అడ్వాన్సు
## స్నేహితులనే బురిడీ కొట్టించిన ప్రధాన నిందితుడు

శ్రీకాకుళం,సందేశం టైమ్స్: ఇత్తడి చెంబును మహిమ గల అక్షయపాత్రగా అని నమ్మించి.. రూ. 25 లక్షలకు టోకరా వేసేందుకు యత్నించిన ముఠాను.. శ్రీకాకుళం జిల్లా పోలీసులు పట్టుకున్నారు. నిందితులను జిల్లా పోలీసుల కార్యాలయంలో ప్రవేశపెట్టారు. అదనపు ఎస్పీ కేవీ రమణ, శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద కథనం మేరకు.. ప్రధాన నిందితుడు, విశాఖపట్నంలోని మధురవాడకు చెందిన పచ్చితల రవిశంకర్.. స్నేహితులతో కలిసి సులభంగా డబ్బు సంపాదించాలని భావించాడు. చివరికి స్నేహితులతో కలసి వారినే ముంచేందుకు 'అక్షయపాత్ర' ఆలోచన చేశాడు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం కొచ్చెర్ల ప్రాంతానికి చెందిన పూని భద్రయ్య వద్ద పురాతన వస్తువు రైస్ పుల్లింగ్ అక్షయపాత్ర(ఇత్తడి చెం బు) ఉంది. దానికి మహిమలున్నాయని తన స్నేహితులకు చెప్పి.. ఎలా అయినా దానిని కొనుగోలు



చేసుకుందామంటూ ఒప్పించాడు. చెంబును రూ.25 లక్షలకు బేరం కుదిర్చాడు. ఇందులో అడ్వాన్సుగా రూ.5 లక్షలు ఇచ్చేందుకు స్నేహితులు రుద్రరాజు వెంకటరంగరాజు, రౌతు కనకరాజు(పెదగంట్యాడ), నక్కిన రఘునాథరావు (నరసన్నపేట), గట్టెక్కల మురళీకృష్ణ(తిరుపతి జిల్లా), గరిక శ్రీను(హైదరాబాద్), కొండ వెంకటనాగ సత్యనారాయణ(పిఠాపురం)లను ఒప్పించాడు. సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస ప్రాంతం లో భద్రయ్యకు రూ.5లక్షలు ఇస్తుండగా, పోలీసులు వల పన్ని మొత్తం అందరినీ పట్టుకున్నారు.

# పరిహారం ఇచ్చేవరకు పనులు జరగనివ్వం



ముదిగుబ్బ, సందేశం టైమ్స్: తమకు భూ పరిహారం అందేవరకూ ముదిగుబ్బ నుంచి పుట్టపర్తి జాతీయ రహదారి 342 పనులను జరగనివ్వబోమని రైతులు తేల్చిచెప్పారు. అందులో భాగంగా వారు మూడో రోజైన ఆ పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎనహెచ హైవే డీఈ గిడ్డయ్య అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. రైతులకు అందాల్సిన పరిహారం గురించి సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. రైతులు మాట్లాడుతూ.. ఎన్నో రోజులుగా ఇలాగే చెబుతున్నారని, మాయ మాటలు చెప్పి మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన వాల్యూ ప్రకారం పరిహారం అందకపోతే ఆత్మహత్యలు చేసుకోవడానికి సిద్ధమని, న్యాయమైన పరిహారం అందించే వరకు పనులు జరగనివ్వబోమని డీఈకి తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు సోమల ప్రకాష్, విశ్వనాథ్, ప్రభాకర్, సనత, రాగినాయుడు, హనుమంతు, హేమలత, రమణమ్మ, షాను, రాజేష్, రాజేంద్ర పాల్గొన్నారు.

# రోడ్డుపై మురుగునీరు



రోడ్డుపై నిల్వ ఉన్న మురుగునీరు

ధర్మవరంసందేశం టైమ్స్: మండలంలోని చింతలపల్లి గ్రామంలో రహదారిపై మురుగునీరు నిల్వ ఉంటోంది. గ్రామంలో మురుగు కాలువలు లేక రోడ్డంతా నీరు పారుతోంది. ఆ నీరు ప్రభుత్వ పాఠశాల వద్ద నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వస్తోందని ఆ గ్రామస్థులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది వాపోతున్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా ఆ నీరంతా అక్కడికి చేరి మడుగును తలపిస్తోందన్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిబంధనలు పాటించాలి

బొబ్బిలి సందేశం టైమ్స్:: రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు సినిమా థియేటర్లలో ధరలు అమలు చేయాలని ఆర్డీవో జీఎస్ఎస్ రామ్మోహనరావు ఆదేశించారు. బొబ్బిలి పట్టణంలోని డీబీఆర్, శ్రీలక్ష్మి, వాసవి థియేటర్లను ఆయన తనిఖీ చేశారు. సినిమా టికెట్లు, తినుబండారాలు, సైకిల్ స్టాండ్ ధరలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల మేరకే ధరలు అమలు చేయకపోతే హాలు మూసేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీఆర్, శ్రీలక్ష్మి థియేటర్లు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని



తెలిపారు. వాసవీ థియేటర్‌లో ధరల బోర్డు, లైసెన్స్ లేనట్లు గుర్తించామని, రేపటిలోగా లైసెన్స్ చూపించకపోతే చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు. ఈ తనిఖీల్లో స్థానిక తహసీల్దార్ ఎం.శ్రీను, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త దుకాణం.. పాత సరుకు!

- అట్టహాసంగా ఏర్పాట్లు చేయాల్సిందిగా డీలర్లకు సంకేతాలు
- ప్రస్తుతానికి స్మార్ట్‌కార్డుల జారీలో తీవ్ర జాప్యం
- బియ్యం, పంచదార మినహా కొత్త సరుకులు లేనట్లే

సందేశం టైమ్స్: ఒకటో తేదీ నుంచి జారీ చేస్తారనుకున్న స్మార్ట్ రేషన్ కార్డులు ఇప్పటికి లేనట్లే. పక్కాగా రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయన్నది వాయిదానే. గత ఆరు నెలల మాదిరిగానే ఈసారి బియ్యం, పంచదార మినహా కొత్తగా కందిపప్పు, ఇతర సరుకులు రానట్లే. కార్డుల్లో తీసివేతలు, కూడికలు సాగుతున్న తరుణంలో ఇప్పటికిప్పుడు కొత్త రేషన్‌కార్డుల జారీలో సర్కారు ఆచితూచి చేస్తోంది.


చాన్నాళ్లుగా కొత్త రేషన్‌కార్డుల కోసం వేలాది మంది ఎదురుచూస్తున్నారు. గత నెలలో కొత్త రేషన్‌కార్డుల జారీకి సానుకూలంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సంకేతాలు ఇచ్చింది. కార్డుల్లో తొలగింపులు, చేరికలకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటిం చారు. అంతా సంబరపడుతూ సచివాలయాల వైపు పరుగులు తీశారు. తొలగింపులే కాదు ఉన్న రేషన్ కార్డుల్లోంచి తొలగించి తమ పేరిట కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ లోపే వివాహ నమోదు పత్రం ఉండాలని ప్రచారం సాగి రచ్చకు దారి తీసింది. పౌర సరఫరాల విభాగం అంటువంటిదేమీ లేదని తాజాగా స్పష్టం చేసింది. జగన్ జమానాలో కొంతమంది పేర్లు చేర్చ డం, తొలగించడం వంటి చర్యలు తీసుకున్నా ఆకస్మికంగా పౌరసరఫరాల శాఖ ఆన్‌లైన్ ప్రక్రి యను నిలిపివేసింది. అప్పట్లో వలంటీర్ల దయా దాక్షిణ్యాల మీదే కొత్త కార్డుల జారీ, పేర్లు తొల గింపు వంటివి చోటు చేసుకున్నాయి. దీనికి తోడు ప్రింటెడ్ రేషన్ కార్డులో కుటుంబంలోని పూర్తి పేర్లు, వ్యక్తులు పేర్లు కొన్నింటిలో లేక పోవడం, కేవలం ఆన్‌లైన్‌కే పరిమితం కావడం తో వివిధ సర్టిఫికెట్ల జారీలో ఆటంకాలు ఏర్ప డ్డాయి. ఈ మధ్యకాలంలో కుటుంబాల్లో కొత్తగా పెళ్లి అయిన వారితో పాటు మిగతా వారు తాము



విడిపోతా మని కొత్తగా రేషన్‌కార్డు ఇవ్వాలని కార్యాలయాల చుట్టూ తిరిగారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులతో సహా జగన్ బొమ్మతో వున్న కార్డును తొలగించి ఆ స్థానంలో స్మార్ట్‌కార్డు జారీకి ప్రభుత్వం ఉత్తర్వు లు ఇచ్చింది. ఇదంతా ఈ నెలాఖరు నాటికే పూర్తి చేసి జూన్ నుంచి జారీ ప్రారంభిస్తామని ప్రకటించారు. అయితే కొత్త రేషన్‌కార్డుల కోసం ఒక్కొక్క జిల్లాలో 3 వేల కేటుంబాలకు తక్కు వగా కాకుండా అభ్యర్థనలు సమర్పించారు. ఏలూరు జిల్లాలోనే 3,265 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈక్రమంలో అందరూ ఊహిస్తు న్నట్లుగా జూన్ ఒకటి నుంచే స్మార్ట్ కార్డులు జారీ అయ్యే అవకాశాలు లేవు. దీనికి తోడు కార్డుల్లో పేర్లు తొలగింపు, చేరికలకు తుది గడువు అంటూ ఏది లేదని, ఇదంతా నిరంతర ప్రక్రియ అని సవరణ ప్రకటన చేశారు.


# విస్తారంగా వర్షాలు

- విజయనగరంలో కురుస్తున్న వర్షం
- జిల్లాలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు
- ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతులు




విజయనగరం సందేశం టైమ్స్: నైరుతి రుతుపవనాల రాకతో జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. నెల్లిమర్ల, గుర్ల, గరివిడి, ఎస్.కోట, రాజాం, సంతకవిటి, రేగిడి, గజపతినగరం, దత్తిరాజేరు, వేపాడ, బొబ్బిలి, బాడంగి, గంట్యాడ, చీపురుపల్లి తదితర మండలాల్లో భారీ వర్షం కురిసింది. వాస్తవానికి మే నెలలో రోహిణి, మృగశిర కార్తులతో ఎండలు విపరీతంగా ఉండాలి. కానీ, వాతావరణంలో వచ్చిన మార్పులతో నైరుతి రుతుపవనాలు ముందే వచ్చేశాయి. దీంతో ఈ నెల 24 నుంచే జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా జిల్లావ్యాప్తంగా సాధారణ వర్షపాతం పెరిగింది. ఈ నెలకు సంబంధించి సాధారణ వర్షపాతం 112 మిల్లీమీటర్లు కాగా, 29 తేదీ నాటికే 127 మిల్లీమీటర్లు నమోదైంది. జిల్లా కేంద్రం విజయనగరంలో అధికంగా 135 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మిగిలిన మండలాల్లో కూడా సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. చిన్న, మధ్య, భారీ చెరువుల్లో సైతం నీరు చేరింది. దీంతో రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు.

# చోరీ సొత్తు రూ.5కోట్లు పైనే



- పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ
- మంగళపాలెంలో ఎస్పీ విచారణ
- బాధిత కుటుంబం నుంచి వివరాల సేకరణ
- కేసు దర్యాప్తుపై పోలీసులకు దిశానిర్దేశం

కొత్తవలస,సందేశం టైమ్స్: మండలంలోని మంగళపాలెం గ్రామంలోని గురుదేవ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు ఇంట్లో రాత్రి చోరీ జరిగిన విషయం తెలిసిందే. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందడంతో ఎస్పీ వకుల్ జిందాల్ సాయంత్రం మంగళపాలెం వెళ్లి విచారణ చేపట్టారు. చోరీ జరిగిన పూజా మందిరాలను చూసిన ఆయన ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. మూడు పూజామందిరాల్లో ఏ వస్తువులు ఉండేవో జగదీష్ కుటుంబ సభ్యులు ఎస్పీకి వివరించారు. రాజరాజేశ్వరి దేవి బంగారు విగ్రహంతో పాటు అమ్మవారికి సంబంధించిన ఆభరణాలు, మరికొన్ని బంగారు విగ్రహాలు చోరీకి గురైనట్టు చెప్పారు. ఈ లెక్క ప్రకారం చోరీకి గురైన బంగారం నాలుగు కేజీలకంటే ఎక్కువే ఉంటుందని, వాటి విలువ సుమారు రూ.4కోట్లు నుంచి రూ.5 కోట్లు వరకు ఉంటుందని పోలీసులు అంచనాకు వచ్చారు. ఓ పూజామందిరంలో వెండి కంచాలు, బిందెలు, పళ్లాలు గుట్టలుగా ఉన్నా దుండగులు ఆ జోలికి వెళ్లలేదు. అలాగే, కొన్ని బంగారు వస్తువులను కూడా వదిలేయడాన్ని ఎస్పీ గుర్తించారు. ఇంట్లోకి దొంగలు ఎలా చొరబడ్డారు.. మళ్లీ ఏమార్గం ద్వారా బయటకు వెళ్లారు అనే విషయాలను పరిశీలించారు. చోరీ చేసిన తరువాత దొంగలు బయటకు వచ్చి జగదీష్ ఇంటి పక్కనే ఉన్న బంధువుల ఇంటి ముందు ఆగినట్లు, అక్కడ ఉన్న పైనాపిల్ చెట్ల నుంచి ఓ పైనాపిల్ కోసుకుని తిని తరువాత వెళ్లినట్టు గుర్తించారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి రెండు గంటల మధ్యలో చోరీ జరిగి ఉంటుందని భావిస్తున్నారు. జగదీష్ ఇంటి వైపు ఉన్న సీసీ కెమెరా పనిచేయకపోవడాన్ని పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాలను అమర్చిన వ్యక్తిని పిలిచి అవి ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు. రెండు మూడురోజులు రెక్కీ నిర్వహించిన తరువాతనే చోరీకి పాల్పడినట్టు ఎస్పీ ఒక అంచనాకు వచ్చారు. అనంతరం కొత్తవలస, శృంగవరపుకోట సీఐలు షణ్ముఖరావు, వేచలపు నారాయణమూర్తి, వేపాడ, లక్కవరపుకోట ఎస్ఐలు సుదర్శనరావు, నవీన్ పడాల్‌తోపాటు బాధితుడు రాపర్తి జగదీష్‌బాబుతో ఎస్పీ చర్చించారు. దర్యాప్తును ఎలా చేయాలనే విషయాలపై పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా చోరీ జరిగిన ప్రాంతానికి 300 మీటర్ల పరిధిలోని డంప్‌కాల్స్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

# పిడుగు పాటుకు యువకుడి మృతి



వేపాడ, సందేశం టైమ్స్:మండలంలోని కృష్ణరాయుడుపేట గ్రామంలో సాయంత్రం పిడుగు పాటుకు గురై శిమ్మ శ్రీనివాసరావు(33) అనే యువకుడు మృతి చెందాడు. శ్రీనివాసరావు గ్రామ సమీపంలోని చెరువు వద్ద పశువులను మేపుతుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అదే సమయంలో పిడుగు పడడంతో శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు తల్లి కృష్ణమ్మ, ఇద్దరు సోదరిణులు ఉన్నారు. తల్లి కృష్ణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వల్లంపూడి ఎస్ఐ సుదర్శన్ తెలిపారు.

# మహిళ మరింత దర్జాగా!

- ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- సూపర్ సిక్స్‌లో మరో హామీ అమలు దిశగా అడుగులు



ఒంగోలు,సందేశం టైమ్స్: నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది. ఇప్పటికే పింఛన్‌ల పెంపుపై తొలి సంతకం చేయగా, ఇటీవల ఉచిత సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేసింది. తాజాగా కడపలో జరిగిన టీడీపీ మహానాడు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు మరో శుభవార్త చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఒకవైపు లోటు బడ్జెట్, ప్రభుత్వ ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006